క్లుప్తంగా

నాణ్యమైన భోజనం అందించాలి



మొక్కలు నాటుతున్న డీఈవో కల్పన

భీమారం: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ కల్పన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని పరిశీలించారు. బాలికలకు అన్ని వసతులు కల్పించాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

చిన్నారుల భోజన కష్టాలు..



మంచిర్యాలరూరల్(హాజీపూర్): రాపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇలా భోజనం చేస్తూ శుక్రవారం 'సాక్షి' కెమెరాకు చిక్కారు. నిర్మాణదశలో ఉన్న భోజనశాలలో భోజనం చేస్తూ కనిపించారు.

'వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం'

పాతమంచిర్యాల: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, మాలమహానాడు నాయకులు అన్నారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శుక్రవారం ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కనకరాజు, మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి రామస్వామి, పట్టణ అధ్యక్షుడు రాజు తదితరులు ఉన్నారు.

పాఠశాలలో మాక్‌పోలింగ్



పాల్గొన్న విద్యార్థులు

దండేపల్లి: మండలంలోని తాళ్లపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రత్యక్షంగా తెలియజేసేలా మాక్‌పోలింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగం, తదితరాలను విద్యార్థులకు వివరించారు. హెచ్‌ఎం సుదర్శన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు చేపడుతున్న సతీశ్‌కుమార్

మందమర్రిరూరల్: మందమర్రి తహసీల్దార్‌గా సతీశ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్ నూతన తహసీల్దార్‌కు బాధ్యతలు అప్పగించారు. అనంతరం సతీశ్‌కుమార్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

మురుగునీరు రాకుండా చర్యలు చేపట్టాలి

బెల్లంపల్లిరూరల్: మున్సిపాలిటీ పరిధిలోని కాంట్రాక్టర్ బస్తీలో మురుగునీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు చేపట్టాలని బస్తీవాసులు శుక్రవారం ఆర్డీవో పి.హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావులకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. బస్తీలోని మైనార్టీ హాస్టల్ నుంచి వచ్చే మురుగునీరు రోడ్డు పై చేరి ఇళ్లలోకి వస్తోందన్నారు. దీంతో దోమలు వృద్ధిచెంది బస్తీవాసులు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు.

సీపీఐ మండల కార్యదర్శిగా మల్లేశ్

కాసిపేట: సీపీఐ మండల కార్యదర్శిగా దాగం మల్లేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం నిర్వహించిన మండల కౌన్సిల్ నిర్మాణ మహాసభలో మల్లేశ్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రకటించారు. సహాయ కార్యదర్శిగా గట్టు సర్వేశం, జాడి పోశం, కోశాధికారిగా శంకర్ ఎన్నికయ్యారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

తాండూర్: మండలంలోని బోయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసాడి శ్రీరాములు సంఘం బాధ్యులకు సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషిచేస్తోందన్నారు. ప్రధాన కార్యదర్శి కొట్ట శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



చెన్నూర్: పుట్టలో పాలు పోస్తున్న మహిళలు



దండేపల్లి: పుట్టవద్ద మహిళల పూజలు



భీమారం: పుట్ట వద్ద పూజలు చేస్తూ..

నాగుల పంచమి వేడుకలను జిల్లావ్యాప్తంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఆలయాల్లో మహిళలు పూజలు నిర్వహించారు. పుట్టల వద్ద పాలు పోసి, నైవేద్యం సమర్పించారు. నాగదేవతను ఆరాధించి మొక్కులు చెల్లించుకున్నారు. పలు ఆలయాల వద్ద భక్తులతో సందడి నెలకొంది. - సాక్షి నెట్‌వర్క్



కాసిపేట: సోమగూడెంలో..



తాండూర్: పూజలు చేస్తున్న మహిళలు



మంచిర్యాలఅర్బన్: నాగదేవత ఆలయంలో..



మందమర్రిరూరల్: పూజలో మహిళలు



జన్నారం: పుట్టలో పాలు పోస్తూ..



చెన్నూర్: నాగదేవతకు పూజలు చేస్తూ..

ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం



చెన్నూర్: కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే



బైక్‌పై వచ్చి సమస్యలు తెలుసుకుంటున్న వివేక్

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

చెన్నూర్: ప్రజలకు ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 20 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 64 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్థిక భరోసా ఇచ్చేదే కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ఇప్పటి వరకు రూ.1.50 లక్షల రుణమాఫీ అయిందని, ఈనెల 15న రూ.2లక్షల రుణమాఫీ డబ్బులు రైతు ఖాతాల్లో జమవుతాయన్నారు. మాఫీ రాని రైతుల జాబితాను తనకు ఇవ్వాలని తెలిపారు. ఎక్కడైన పేరు చెప్పి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా దందాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తహసీల్దార్ మల్లికార్జున్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, నాయకులు బాపురెడ్డి, సతీశ్, సత్యనారాయణరెడ్డి, రాంరెడ్డి, బాపగౌడ్ పాల్గొన్నారు.

మైనార్టీ పాఠశాల తనిఖీ

మైనార్టీ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనిఖీ చేశారు. గదులు, భోజనశాలను పరిశీలించి భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.

మందమర్రిరూరల్: స్వచ్ఛదనం–పచ్చదనం ముగింపులో భాగంగా మోడల్ స్కూల్ ఆవరణ, శంకర్‌పల్లి పరిధిలోని సండ్రోన్‌పల్లి రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే ఓదెలు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి హాజరై మొక్కలు నాటారు. డీఆర్‌డీవో కిషన్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రాజేశ్వర్, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: బొక్కలగుట్ట గ్రామంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శుక్రవారం మార్నింగ్ నిర్వహించారు. వార్డుల్లో కాలినడకన, బైక్‌పై తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాళ్లవాగు బ్రిడ్జి నుంచి రాజలింగు ఇంటి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలోని కొన్ని ఇళ్లు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోకి పోయాయని వాటిని బొక్కలగుట్ట పంచాయతీలో కలుపాలని కోరగా మంత్రి సీతక్కతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామంలో రెండు బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని కోరగా వాటిని మంజూరు చేశారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కూడా త్వరలో చేపడుతానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీపీ కనకయ్య, మాజీ సర్పంచ్ కిషన్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కలు నాటాలి



చెన్నూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఫారెస్ట్, మున్సిపల్ అధికారులు



మంచిర్యాలటౌన్: మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య

చెన్నూర్: స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటడంతోపాటు పరిసరాలు శుభ్రం చేశారు. చెన్నూర్‌లోని ప్రధాన వీధుల్లో మున్సిపల్, ఫారెస్ట్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ పాఠశాలలో మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్‌గిల్డా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. కమిషనర్ గంగాధర్, ఎంఈవో రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్ నవాజ్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రభాకర్, ప్రమోద్, కౌన్సిలర్లు శ్యామల, సురేఖ, సతీశ్, శంకర్, మహేశ్, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: 8వ వార్డు పాతమంచిర్యాలలో కమిషనర్ మారుతిప్రసాద్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య పాల్గొని ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేశ్, మాజీ కౌన్సిలర్ భీమన్న, వార్డు అధ్యక్షుడు రాజన్న పాల్గొన్నారు.

- మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య ఆధ్వర్యంలో పాతమంచిర్యాల 8వ వార్డు కొండపోచమ్మ రోడ్డులో మొక్కలను నాటారు. డీసీసీబీ డైరెక్టర్ తిరుపతి, మాజీ కౌన్సిలర్ పాల్గొన్నారు.

నస్పూర్: పట్టణంలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ వేణు, కమిషనర్ సతీశ్ ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలను నాటారు. వైస్ చైర్‌పర్సన్ రజిత, కౌన్సిలర్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్: మున్సిపాలిటీలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, కమిషనర్ కె.శ్రీనివాసరావు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. 31వ వార్డు హనుమాన్ బస్తీలో ఇంటింటికి వెళ్లి నిల్వ నీటిని తొలగించారు. కౌన్సిలర్లు రవి, రాజలింగు, శ్రీలత ఉన్నారు.

- బెల్లంపల్లిలోని సాంఘిక సంక్షేమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీవోఈ) బాలుర విద్యాలయంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బెల్లంపల్లి ఎఫ్‌డీవో విజయ్‌కుమార్ మొక్కలు నాటారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్, ఎఫ్ఆర్‌వో పూర్ణచందర్, డీవైఆర్‌వోలు సతీశ్‌కుమార్, గౌరీశంకర్, ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.

- బెల్లంపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రం, తాళ్లగురిజాల పంచాయతీ పరిధిలోని క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు. మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట శివకృష్ణ, కాంగ్రెస్ అధికార ప్రతినిధి రవి, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, కేవీకే శాస్త్రవేత్తలు తిరుపతి, స్రవంతి ఉన్నారు.
- ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ అంజయ్య మొక్కలు నాటారు.

లక్సెట్టిపేట: డ్రైడేలో భాగంగా పట్టణంలోని 14వ వార్డులో కౌన్సిలర్ చింత సువర్ణ సిబ్బందితో డ్రైనేజీలు శుభ్రం చేయించి పిచ్చిమొక్కలు తొలగించారు. మిట్టపల్లిలో తహసీల్దార్ దిలీప్‌కుమార్ మొక్కలు నాటారు. హన్మంతుపల్లిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో సరోజ, సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: బొక్కలగుట్టలోని గాంధారివనంలో డీఆర్‌డీఓ కిషన్ మొక్కలు నాటారు. క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్‌కుమార్,అటవీ అధికారులు ఉన్నారు.

తాండూర్: కేజీబీవీలో డీఆర్‌డీవో కిషన్ శుక్రవారం మొక్కలు నాటారు. భారత దేశ ఆకృతిలో జాతీయ జెండాలతో విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

వేమనపల్లి: గొర్లపల్లి, నాగారాం గ్రామాల్లో తహసీల్దార్ రమేశ్, ఏపీఓ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యదర్శి సాయి పాల్గొన్నారు

దండేపల్లి: మామిడిపల్లిలో దండేపల్లి డీఆర్వో పోచమల్లు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ప్రత్యేకాధికారి బ్రహ్మయ్య, హెచ్‌ఎం రాజిరెడ్డి, సీఆర్పీ నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో రోడ్లు వేయాలని కౌన్సిలర్ మేకల దాసు కోరారు. స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా వార్డు పర్యటనకు వచ్చిన మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్‌కు ప్రజలతో కలిసి శుక్రవారం వినతిపత్రం అందించారు. మున్సిపల్ చైర్మన్ వేణు, నాయకులు పాల్గొన్నారు.

నెన్నెల: మండలం కేంద్రంలోని లోటస్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన

మంచిర్యాలఅగ్రికల్చర్: ఆశలను వేధింపులకు గురిచేసి అసభ్యపదజాలంతో దూషించిన బెల్లంపల్లి షంషీర్‌నగర్ యూపీహెచ్‌సీ సూపర్‌వైజర్ మధును విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. అతని వెంటనే విధుల్లోంచి తొలగించాలని లేకపోతే ఆందోళనలు చేపడుతామన్నారు. వేధింపులతో ఆసుపత్రిపాలైన ఆశవర్కర్ సమ్మక్కకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. దండేపల్లి మండలం నర్సాపూర్‌లో రెండు నెలల క్రితం చనిపోయిన ఆశవర్కర్ తీగల శ్యామల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆమె కూతురిని ఆశవర్కర్‌గా నియమించాలన్నారు. శోభ, రాణి, సీరజ, కవిత, సునీత, సుజత, నాగుబాయ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆశవర్కర్‌కు న్యాయం చేయాలని బీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్‌కు వినతిపత్రం అందించారు. ఆశవర్కర్లు మాట్లాడుతూ సూపర్‌వైజర్‌పై విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేకపోతే విధులకు గైర్హాజరై నిరసన వ్యక్తం చేస్తామన్నారు. బీఆర్‌టీయూ సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల వాణి, ఎస్.సంధ్య, ఏ.సునీత, ఆర్.రాజేశ్వరి, బి.తిరుమల దేవి పాల్గొన్నారు.

అభ్యంతరాల స్వీకరణ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని పలు గ్రామాల మీదుగా నాలుగు వరుసల జాతీయ రహదారి విస్తరణకు భూ సేకరణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. భూములు కోల్పోయేవారికి ఇప్పటికే నోటీసులు అందాయి. తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ద్వారా అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇక వేంపల్లి నుంచి 36, పోచంపాడు 35, ముల్కల్ల నుంచి 31 దరఖాస్తులు అందాయి.

అల్లూరి విగ్రహానికి క్షీరాభిషేకం

రామకృష్ణాపూర్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయం ఏరియాలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్, ఆరుముల్ల పోషం, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



బెల్లంపల్లిరూరల్: నినాదాలు చేస్తున్న ఆదివాసీలు



జన్నారం: వేడుకల్లో గిరిజనులు, కాంగ్రెస్ నేతలు



కాసిపేటలో జెండావిష్కరణలో ఆదివాసీలు

తాండూర్/భీమారం/కాసిపేట/లక్సెట్టిపేట/జన్నారం/బెల్లంపల్లిరూరల్/చెన్నూర్‌రూరల్/భీమిని/వేమనపల్లి: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జెండావిష్కరించారు. సంప్రదాయ వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించి నృత్యాలు చేశారు.

- బెల్లంపల్లిలోని ఆదివాసీ మన్నెవార్ సేవాసమితి కార్యాలయ ఆవరణలో ఆదివాసీ జెండా ఎగురవేశారు. రాష్ట్ర అధ్యక్షుడు బుర్స భీమయ్య, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు, మన్నెవార్ కోలం వార్ సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి బుర్స గోపాల్, ఆదివాసీ సంఘాల నాయకులు చందు, శైలజ, మల్లేశ్, సుల్తాన్, ముత్తయ్య, బాపు, రాజేష్, కన్నయ్య, ఆదివాసీలు పాల్గొన్నారు.
- జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట భీం చిత్రపటం, ,లోత్రొర్రే గిరిజన గ్రామంలో ఆయన విగ్రహానికి ఆదివాసీ గిరిజనులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిమ్మాపూర్‌లో ఆదివాసీ పిల్లలకు పుస్తకాలు, బ్యాగులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, మోహన్‌రెడ్డి, రాజన్న, లక్ష్మీనారాయణ, గిరిజన సంఘ నాయకులు రాజేశ్, రాజుకుమార్, బహదూర్‌షా, గంగారాం, జుగాదిరావు, గంగాధర్ పాల్గొన్నారు.
- తాండూర్ మండలంలో జరిగిన వేడుకల్లో ఆదివాసీ సంఘం నాయకులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.
- భీమారంలో ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. అంతకు ముందు భీం, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు లచ్చన్న, జిల్లా ఉపాధ్యక్షులు తైనేని రవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, రవి, కొత్త సత్తిరెడ్డి పాల్గొన్నారు
- కాసిపేట మండలకేంద్రంతోపాటు సాలేగూడ, దేవాపూర్, రొట్టెపల్లి, కొండాపూర్‌యాపలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జెండావిష్కరించారు. ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు వెంకటేశ్, గౌరవ అధ్యక్షుడు మడావి గంగారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, ప్రధాన కార్యదర్శి సిడాం గణపతి, పెంద్రం ప్రభాకర్, సంద్ర భూమన్న, ఆత్రం జంగు, సెడ్మాకి రాధ ఉన్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్యంపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.
- లక్సెట్టిపేట, చెన్నూర్ మండలం లింగంపల్లి, భీమిని, కన్నెపల్లి మండలాలు, వేమనపల్లి మండలం సూరారంలో జెండావిష్కరించారు.

సంక్షిప్త వార్తలు

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

బెల్లంపల్లిరూరల్: తపాలా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సూపరింటెండెంట్ దేవిరెడ్డి సిద్ధార్థ కోరారు.బెల్లంపల్లిలోని పోస్టాఫీస్‌లో శుక్రవారం సబ్ డివిజనల్ సమీక్షా సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పొదుపు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో విధుల్లో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను సన్మానించారు. బెల్లంపల్లి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.విక్రమ్, ఐపీపీబీ మంచిర్యాల బ్రాంచి మేనేజర్ వెంకటస్వామి, బెల్లంపల్లి పోస్ట్‌మాస్టర్ వెంకన్న పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలో జీఎంగా విధులు నిర్వహించి ఎన్విరాన్మెంట్ జీఎం(కార్పొరేట్)గా బదిలీపై వెళ్తున్న మనోహర్‌ను అధికారులు, ఏఐటీయూసీ నాయకులు శుక్రవారం సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు.

బదిలీపై వెళ్తున్న మేనేజర్‌కు..

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ–3 గని మేనేజర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న సంతోష్ కుమార్‌ను ఐఎన్టీయూసీ నాయకులు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. నాయకులు పాల్గొన్నారు.

'ఆధార్' నమోదు ప్రారంభం

నస్పూర్: మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ వేణు, కమిషనర్ సతీశ్ శుక్రవారం ప్రారంభించారు. కౌన్సిలర్ మేకల దాసు, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

బెల్లంపల్లిరూరల్: ఎన్నికల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని లంబాడితండా గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిత్యం పోరాడుతుందని తెలిపారు. గోవర్ధన్, గంగారాం, రాజ్‌కుమార్, మహేశ్, శశి, రాము, లక్ష్మణ్ పాల్గొన్నారు.

టై, బెల్టులు అందజేత

చెన్నూర్‌రూరల్: సుద్దాల జెడ్పీసెకండరీ పాఠశాల పూర్వ విద్యార్థులు రవికిరణ్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు తిరుపతి ప్రోత్సాహంతో పాఠశాలలో చదువుకునే 80 మంది విద్యార్థులకు శుక్రవారం టై, బెల్టులను అందజేశారు. హెచ్‌ఎం రత్నసత్యారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

దండేపల్లి/కాసిపేట: దండేపల్లి మండలం మేదరిపేటలో, కాసిపేట మండలం కోమటిచేనులో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. రాకేశ్, నవీన్, రమేశ్ పాల్గొనారు.

నేడు రక్తదాన శిబిరం

మంచిర్యాలటౌన్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 10న రెవెన్యూ సహకారంతో మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ అధ్యక్షుడు, కలెక్టర్ కుమార్ దీపక్, అడిషనల్ కలెక్టర్ సబావత్ మోతిలాల్ హాజరవుతారని తెలిపారు.రక్తదానం చేసేందుకు పలువురు ముందుకు రావాలని కోరారు.

రాపల్లిలో భూమి పరిశీలన

మంచిర్యాలరూరల్(హాజీపూర్): రాపల్లి శివారులో పెట్రోల్ బంక్ మంజూరుతో ఆర్డీఓ రాములు శుక్రవారం భూమి పరిశీలించారు. నాయబ్ తహసీల్దార్ హరిత, గిర్దావర్ ప్రభు ఉన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరం

వేమనపల్లి: చింతపుడి, లింగాల గ్రామాల్లో హెల్త్ అసిస్టెంట్ బాపు, ఏఎన్ఎం మంజుల, శ్రీలత ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 58 మందికి వైద్య పరీక్షలు చేయగా 16 మంది జ్వర పీడితులను గుర్తించి రక్తనమూనాలు సేకరించారు.

కొర్విచెల్మ, రాంపూర్‌లో 'పొలంబాట'

దండేపల్లి: మండలంలోని కొర్విచెల్మలో శుక్రవారం విద్యుత్ అధికారులు పొలంబాట నిర్వహించారు. విద్యుత్ మోటార్ల వాడకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను లక్సెట్టిపేట ఏఈడీ ప్రభాకర్ వివరించారు. పొలాల్లో వంగిన విద్యుత్ స్తంభాలను సరిచేయించారు. దండేపల్లి ఏఈ రాయనర్సు, లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కోటపల్లి: రాంపూర్‌లో ఏఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలంబాట నిర్వహించారు.

'కార్పొరేట్‌లకు అప్పగించే కుట్ర'

పాతమంచిర్యాల: కేంద్రప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌లకు అప్పగించే కుట్ర పన్నుతుందని అఖిల భారత రైతు కూలీసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్ కుమార్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద కార్పొరేట్ కంపెనీల దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. రత్నం తిరుపతి, రమేశ్, దొండ ప్రభాకర్, రాజేష్, శ్రీకాంత్, సుధాకర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, దినేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

అటవీ అధికారుల స్వచ్ఛర్యాలీ

జన్నారం: స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా ఇందన్‌పల్లి, జన్నారం గ్రామాల్లో విద్యార్థులతో కలిసి అటవీ అధికారులు శుక్రవారం స్వచ్ఛర్యాలీ నిర్వహించారు. రేంజ్ అధికారులు హఫీజోద్దీన్, సుష్మారావు, సెక్షన్ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

రాజుకు ఎంఫిల్ డిగ్రీ

మంచిర్యాలఅర్బన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగంలో గెస్టు అధ్యాపకుడిగా పనిచేసిన మోరె రాజుకు ఎంఫిల్ డిగ్రీ పొందారు. ఈయన కేయూ తెలుగు విభాగం పరిశోధకుడు. ఈమేరకు గురువారం కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రామోజీ నరసింహచారి రాజుకు ఎంఫిల్ డిగ్రీని ప్రకటించారు. బీఎస్ రాములు చూపు నవల–ఒక పరిశీలన అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు వేలూరి శ్రీదేవి పర్యవేక్షణలో రాజు పరిశోధన పూర్తి చేశారు.